
మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


# పది పరీక్షలు నిర్భయంగా రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలి:జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



పరీక్షా సెంటర్లను తనిఖీ చేస్తున్న కలెక్టర్

**గద్వాల ప్రతినిధి,ఏప్రిల్ 03 ప్రభాతవార్త :** పదవ తరగతి పరీక్షలు నిర్భయంగా రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. సోమవారం 10వ తరగతి పరీక్షలు ప్రారంభం అయినందున జిల్లా కలెక్టర్ పట్టణంలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల, విశ్వభారతి స్కూల్‌లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. అభ్యసన పాఠశాలలో 240మంది విద్యార్థులకు గాను 240 మంది విద్యార్థులు హాజరయ్యారని, విశ్వభారతి పాఠశాలలో 242 మందికి గాను 240 మంది హాజరయ్యారని ఇద్దరు గైర్హాజరయ్యారని తెలిపారు. ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇతర సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి కాపీయింగ్ జరగకుండా బందోబస్తుగా పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీఈఓ సిరాజుద్దిన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



పరీక్షా సెంటర్లను తనిఖీ చేస్తున్న కలెక్టర్

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి..

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్..**

**వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 03 ప్రభాతవార్త:** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఐ డీఓసీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తమ శాఖకు సంబంధించి వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని,తిరస్కరించిన వాటికి సవివరమైన వివరణ ఇవ్వాలని జిల్లా అధికారులకు ఆయన సూచించారు. సోమవారం ప్రజావాణిలో మొత్తం 65 దరఖాస్తులు రాగా అందులో రెవెన్యూ సంబందిత సమస్యలపై ఇతరశాఖలకు చెందినవి ఉన్నాయని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



పజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్

## ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం ఉండొద్దు..

**మహబూబ్‌నగర్ కలెక్టర్ జి.రవినాయక్**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,ఏప్రిల్ 03 ప్రభాతవార్త :** ప్రజావాణి ఫిర్యాదులను జాప్యం లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్దనుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రజలు సమర్పించే ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడమే కాకుండా, వాటిని ఎప్పటికప్పుడే పరిష్కరించాలని అన్నారు. ముఖ్యంగా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేందుకు చూడాలని, సాధ్యంకాని పక్షంలోనే పై అధికారులకు నివేదించాలని చెప్పారు. అదేవిధంగా మండల స్థాయిలో పరిష్కారమయ్యే ఫిర్యాదులు అక్కడే పరిష్కరిస్తే లబ్దిదారులు జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం ఉండదని, దీనివల్ల వారికి సమయము,డబ్బు ఆదా అవుతాయని కలెక్టర్ తెలిపారు. ఈ సోమవారం భూముల సర్వేకి సంబంధించిన దరఖాస్తులు, భూములకు సంబంధించిన దరఖాస్తులతో పాటు, మున్సిపాలిటీ, రెవెన్యూ, పంచాయతీరాజ్ తదతర శాఖలకు సంబంధించి ఎక్కువగా ఫిర్యాదులు వచ్చాయి. రెవెన్యూ అదనపు కలెక్టర్ సీతారామారావు, జడ్పీ సిఈఓ జ్యోతి, డిఆర్‌డిడో యాదయ్య, ఆర్డీఓ అనిల్‌కుమార్, జిల్లా అధికారులు ఉన్నారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ రవినాయక్



బారులు తీరిన ఫిర్యాదుదారులు

## తెలంగాణ సాయుధ యోధుడు కొమరయ్య

**నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**నారాయణపేట ప్రతినిధి,ఏప్రిల్ 03 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం దొడ్డి కొమురయ్య జయంతి, వర్ధంతిలను అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వ ఆదేశానుసారంగా సోమవారం కలెక్టరేట్ ప్రజావాణి హాలలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రజావాణి హాల్‌లో ఏర్పాటు చేసిన దొడ్డి కొమరయ్య చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణలో భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన సమర యోధుడు దొడ్డి కొమురయ్య 1927, ఏప్రిల్ 3న జన్మించారని అతిచిన్న వయసులోనే నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తొలి అమరుడని తెలిపారు. కార్యక్రమంలో బిసి అభివృద్ధి అధికారి కృష్ణమాచారి, డిఆర్‌డిఎ గోపాల్‌నాయక్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.



దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

## తొలిరోజు ప్రశాంతం... ప్రారంభమైన 10వ తరగతి పరీక్షలు

**తొలి రోజు 99.7 హాజరు శాతం నమోదు**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,ఏప్రిల్ 03 ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్‌జిల్లాలో 10వ తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. తొలి రోజు మొదటి లాంగ్వేజ్ తెలుగు పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించారు. సీసీ కెమెరాల నిఘాలో విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో 10వ తరగతి మొత్తం 10,591 మందికి గాను 10541 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. 10వ తరగతి ప్రైవేటు విభాగంలో 19 మంది విద్యార్థులకు గాను 12 మంది విద్యార్థులు హాజరయ్యారు. జిల్లాలో మొత్తం 61 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం డీఈఓ కార్యాలయం నుంచి సెట్ కాన్ఫరెన్స్ ద్వారా చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ల అధికారులకు పోలీస్‌స్టేషన్ల నుంచి పరీక్ష కేంద్రాలకు ప్రశ్నపత్రాల తరలింపుపై పలు సూచనలు, సలహాలు అందజేశారు. అనంతరం జిల్లాలోని పలు పరీక్షా కేంద్రాలను రాష్ట్ర పరిశీలకురాలు వెంకటనర్సమ్మ, డీఈఓ గోవిందరాజులు, పరీక్షల నిర్వహణాధికారి రాజశేఖర్‌రావు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు జిల్లాలోని 36 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. ఆయా కేంద్రాల్లో వసతులను పరిశీలించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. జిల్లాలో మొదటి రోజు తెలుగు పరీక్షలకు 99.7 శాతం విద్యార్థులు హాజరైనట్లు డీఈఓ తెలిపారు. కల్వకుర్తి పట్టణంలోని నిర్మల విద్యాలయం పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఓ ఇన్విజిలేటర్ బ్యాగులో సెల్‌ఫోన్ ఉన్న కారణంచే రాష్ట్ర పరిశీలకురాలు వెంకటనర్సమ్మ ఆ ఇన్విజిలేటర్‌ను పరీక్షల విధుల నుంచి తప్పించారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎవరు కూడా సెల్ ఫోన్లకు అనుమతికి లేదని, పరీక్షల విధులు నిర్వహించే ఎవరితోనైనా సెల్‌ఫోన్లు ఉంటే కఠిన చర్యలు ఉంటాయని డీఈఓ హెచ్చరించారు. జిల్లాలో ఎలాంటి ఘటనలు కాకుండా మొదటి రోజు ప్రశాంతంగా జరిగినట్లు, 38 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు పేర్కొన్నారు.



పరీక్ష కేంద్రాలను తనిఖీ చేస్తున్న డీఈఓ గోవిందరాజులు



తనిఖీ చేస్తున్న రాష్ట్ర పరిశీలకురాలు వెంకటనర్సమ్మ

## ఎన్నికలప్పుడే కులం మతం పేరిట..

# బిజేపీ రాజకీయాలు..!



- ప్రధాని మోడీ పాలమూరు ప్రాజెక్టుకు
- జాతీయ హోదా హామీ ఇచ్చి మొండిచేయి
- వ్యవసాయ మీటర్లకు మోటార్లు పెట్టలేదని తెలంగాణపై కేంద్రానికి కక్ష
- ఎమ్మెల్సీ కవితపై అక్రమ కేసుతో బెదిరింపులు
- నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఆందోళన చేసిన రైతులను కార్లతో తొక్కి చంపించిన చరిత్ర వారిది
- మానవ సంబంధాలకు ప్రతిరూపంగా బలగం సినిమా

కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్





హన్వాడ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,ఏప్రిల్ 03 ప్రభాతవార్త :** ఎన్నికలు వచ్చాయంటే చాలు బిజెపి నేతలకు కులం, మతం గుర్తు వస్తుందని, కుల మతాల పేరిట ప్రజల మధ్య చిచ్చుపెట్టి ఎన్నికల్లో లబ్దిపొందే ప్రయత్నం చేస్తాని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. తెలంగాణకు మొదటి నుంచి బిజెపి తీవ్రంగా అన్యాయం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలం కొత్తపేట సమీపంలోని దాచక్‌పల్లి స్టేజీవద్ద జరిగిన బిఆరెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగాహాజరయ్యారు. ఎన్నికలకుముందు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జరిగిన ప్రచారంలో పాల్గొన్న ప్రధాని మోడీ పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇస్తామని హామీ ఇచ్చారని, అంతకుముందు దివంగత నేత సుష్మాస్వరాజ్ సైతం ఇదే హామీఇచ్చినట్లు మంత్రి గుర్తు చేశారు. ప్రధాని మోడీ ఇప్పటికీ ఈ అంశంపై కనీసం ఒక్కసారి కూడా స్పందించకపోవడం ఈ ప్రాంతంపై వారికి ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన అన్నారు.ఇతర రాష్ట్రాల మాదిరిగా వ్యవసాయ మీటర్లకు మోటార్లు పెట్టలేదనే అక్కసుతో కేంద్రం తెలంగాణపై కుట్రలకు తెగబడుతోందన్నారు. మరోవైపు నల్ల చట్టాలపై పోరాటం చేస్తున్న రైతులపై కార్లు ఎక్కించి తొక్కి చంపిన చరిత్ర బిజెపి నేతలదని మంత్రి విమర్శించారు.తెలంగాణ రాష్ట్రంపై ఉన్న అక్కసుతో ఎమ్మెల్సీ కవితపై అక్రమ కేసులతో బెదిరింపులకు దిగుతున్నారని అన్నారు. తెలంగాణకు నిధుల విషయంలో కేంద్రం తీవ్రమైన వివక్ష ప్రదర్శిస్తోందని రాష్ట్రం నుంచి కేంద్రానికి రూ. 47 వేల కోట్ల పనులు చెల్లిస్తుంటే కేంద్రం మాత్రం కేవలం రూ. 25వేల కోట్లు మాత్రమే తిరిగి రాష్ట్రానికి ఇస్తోందన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలకు మాత్రం పెద్దఎత్తున నిధులను అందజేస్తున్నారని, తెలంగాణ వంటి రాష్ట్రాలకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని మంత్రి తెలిపారు. బలగం సినిమా అందరూ చూడాలని కుటుంబ విలువలపై చక్కగా తీసిన ఈసినిమా తాను కూడా త్వరలో చూస్తానని మంత్రి తెలిపారు. ఈ సినిమా చూస్తే మీరు కన్నీళ్లు పెట్టుకుంటారని మా ఆవిడ అన్నదని, అయినా తాను కూడా బలగం చూస్తానని చెప్పానన్నారు. ఆత్మీయ సమ్మేళనంలో ఓ చిత్రమైన ఘటన చోటు చేసుకుంది. నిత్యం రాజకీయాలతో బిజిగా ఉండే పార్టీ నేతలకు మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్ కాసేపు కబడ్డి ఆడి ఆటవిడుపు కల్పించారు. కార్యక్రమంలో జడ్పీ ఛైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, ఎంపిపి బాలరాజు, జడ్పీటిసి విజయలక్ష్మి రమణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కరుణాకర్‌గౌడ్, జిల్లా గొర్ల పెంపకందారుల సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు శాంతన్నయాదవ్, వైస్ ఎంపిపి లక్ష్మీమోహన్ నాయక్ పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తకు అండగా ఉండే పార్టీ బిఆర్ఎస్ పార్టీ..

- అన్ని వర్గాల సంక్షేమం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం
- తండాలలో మనరాజ్యం మన పాలన
- తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు బిజెపి పార్టీ పరిపాలిస్తున్న ప్రాంతాలలో లేవు
- ప్రతిపక్షాల మోసపూరిత మాటలను తిప్పికొట్టాలే
- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
- కెటిదొడ్డి మండలంలో నందిన్నె సబ్ స్టేషన్ దగ్గర బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన సమావేశం



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**కెటిదొడ్డి,ఏప్రిల్ 03 ప్రభాతవార్త :** గద్వాల నియోజకవర్గం కెటదొడ్డి మండల పరిధిలోని నందిన్నె సబ్‌స్టేషన్ దగ్గర బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరయ్యారు. మండల పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్యేకు గులాబీ కండువా కప్పి నోట్ పుస్తకాలు ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. గువ్వలదిన్నె గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యేను గజ మాలతో సత్కరించారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిజెపి పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరిన మల్లాపురం తండా మాజీ ఎంపిటిసి అమృత్‌నాయక్,ఉపసర్పంచ్ ఈశ్వరమ్మ, నాయకుడు శంకర్‌నాయక్, ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబా కండువేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతే సీఎం కెసిఆర్ నేతృత్వంలో అనేకమైన సంక్షేమ పథకాలు అమలు ప్రవేశపెట్టడం జరిగిందని, కెసిఆర్ సంక్షేమ పథకాలను నేరుగా ప్రతి ఒక్కరికి లబ్ధిపొందే విధంగా ప్రతి ఇంటికి ఏదో ఒకరూపంలో సంక్షేమ పథకం అందజేయడం జరుగుతుంది. పార్టీలకతీతంగా అందరికి సంక్షేమ ఫలాలు అందించిన ఏకైక నాయకుడు కెసిఆర్ అని గర్వంగా తెలిపారు. కేంద్రంలోని బిజెపి పరిపాలిస్తున్న రాష్ట్రాలలో లేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్నాయని వీటిని చూసి ప్రపంచ దేశాలు తెలంగాణ వైపు చూడడం జరుగుతుందన్నారు.తెలంగాణ సిఎం కెసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మా ప్రాంతంలో కూడా అమలు కావాలంటే బిఆర్ఎస్ పార్టీ భారత రాష్ట్రసమితి పార్టీని బలపరిచే విధంగా ప్రపంచ దేశాలు కెసిఆర్‌వైపు నడవడానికి సిద్ధమవుతున్నాయని అన్నారు. బిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేద్దామని తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ తిరుగులేనిదని నిరూపిద్దామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం ఛైర్మన్ గట్టు తిమ్మప్ప,జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్‌గౌడ్, ఎంపిపి మనోరమ్మ, గట్టు మండల ఎంపిపి రామకృష్ణ నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు ఉరుకుందు, రైతుబంధు సమితి అధ్యక్షుడు హనుమంతు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి, మండల సింగిల్ విండో డైరెక్టర్లు రఘు, కె. సురేష్, వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్లు భగవంతు, సురేష్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రంగారెడ్డి, గోపాల్‌రెడ్డి, రాజేష్, నవీన్‌రెడ్డి, వెంకటేష్‌గౌడ్, వెంకన్నగౌడ్,చక్రధర్‌రెడ్డి, కురుమన్న, నారాయణ, నాసీరు, టీచర్ గోవిందు, హెచ్ వీరేష్, మండల పార్టీ యూత్ అధ్యక్షుడు శేఖర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## సమన్వయం కోసమే ఆత్మీయ సమ్మేళనాలు:ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**సీఎం కెసిఆర్ నాయకత్వంలోనే తెలంగాణ అభివృద్ధి**
**కార్యకర్తల కుటుంబాలకు ఆసరాగా బిఆర్ఎస్ పార్టీ**
**కాకర్లపాడ్ లక్ష్మయ్య కుటుంబానికి రూ. 2 లక్షల చెక్కు అందజేత**



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**నవాబ్‌పేట,ఏప్రిల్ 03 ప్రభాతవార్త :** బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం కోసమే ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. అబద్దాలే పునాదిగా ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నవాబ్‌పేట మండలంలోని 10 గ్రామాలకు సంబంధించి సుమారు మూడు వేల మందితో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి వనభోజనానికి వచ్చిన విధంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సమావేశం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణను సీఎం కెసిఆర్ దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిపారని,దేశంలో ఎక్కడా లేని సంక్షేమ కార్యక్రమాలు తెలంగాణలో అమలు చేస్తున్నారని అన్నారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కీలకమన్నారు. నిజాయితీగా క్రమశిక్షణతో పనిచేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నేడు అమలు చేస్తున్న ప్రతి కార్యక్రమాన్ని, సంక్షేమ పథకాన్ని గడపగడపకు తీసుకెళ్లాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కోరారు.

**కార్యకర్త కుటుంబానికి రూ. 2లక్ష చెక్కు అందజేత**

అంతకుముందు కొన్ని రోజుల క్రితం నవాబ్‌పేట మండలంలోని కాకర్లపాడ్ గ్రామానికి చెందిన లక్ష్మయ్య ప్రమాదవశాత్తు మరణించగా అతని కుటుంబానికి ఆసరాగా బిఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ నుండి మంజూరైన రూ. 2 లక్షల చెక్కును ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అతని కుటుంబ సభ్యులకు అందజేశారు.

## దేశానికే ఆదర్శం తెలంగాణ పథకాలు..

**- ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలను విజయవంతం చేద్దాం...**

**- ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్**

**వెల్దండ,మార్చి 03 ప్రభాతవార్త:** సీఎం కేసీఆర్ తెలంగాణలో ప్రవేశ పెట్టిన పథకాలు దేశానికే ఆదర్శమయ్యాయని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి నివాసంలో మండల ముఖ్య నాయకులతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.9 సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందని, సబ్బండ వర్గాల సంక్షేమం, అభివృద్ధి దిశగా తెలంగాణ రాష్ట్రం దూసుకెళ్లిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ఓర్వలేకనే కుల్లు,కుతంత్రాలతో ప్రభుత్వంమీద ఆరోపణలు చేస్తున్నారని,ప్రతికార్యకర్త ప్రతిపక్షాలకు బుద్ధి చెప్పే విధంగా ప్రజల్లోకి ప్రభుత్వ పథకాలను తీసుకెళ్లాలన్నారు. పారదర్శకంగా బీఆర్ఎస్ పాలన అందిస్తుందని, దేశంలో ఎక్కడ లేని పథకాలు మన రాష్ట్రంలో కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. మండలంలో నిర్వహించే ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలకు ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భాస్కర్‌రావు, జైపాల్‌నాయక్, గోపాల్‌నాయక్, జంగయ్యయాదవ్, యాఖుబ్, దార్లకుమార్, పెద్ది రామకృష్ణ, ఎండీ.అలీమ్, కృష్ణారెడ్డి, గుత్తి వెంకటయ్య, అలీ, నిరంజన్, రమేష్‌గౌడ్, రాజుయాదవ్, దేవేందర్, ప్రసాద్, ప్రభాకర్, వెంకటయ్య, జంగిలి యాదగిరితో తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జైపాల్‌యాదవ్

## ప్రజావాణి ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలి

**నారాయణపేట కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి,ఏప్రిల్ 03 ప్రభాతవార్త :** ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు.సోమవారం నారాయణపేట కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బాధితుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. బాధితులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. సమస్యలను సంబంధిత శాఖలకు పంపించి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. తమ భూములను సర్వే చేయాలని పెట్టుకున్న ఆర్జీలను పరిశీలించి నిర్లక్ష్యం వహించకుండా సర్వే చేయాలన్నారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లాస్థాయి అధికారులు, కలెక్టరేట్ ఏఓ నర్సింగ్‌రావు,నాగేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థికసాయం అందించిన అభిమన్యురెడ్డి..

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,ఏప్రిల్ 03 ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన చాకలి లక్ష్మమ్మ (65) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ యువ నేత చించోడ్ అభిమన్యురెడ్డికి తెలియజేయడంతో వారి మృతికి ప్రగాఢ సంతాపం తెలియజేసి అంత్యక్రియలకు ఆర్థిక సాయంగా రూ.5వేలు ప్రకటించి బాధిత కుటుంబానికి యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు రాజాపూర్ సర్పంచ్ కొప్పెరి బాచిరెడ్డి,రైతు సమన్వయ సమితిమండల అధ్యక్షులు హన్మగళ్ల నర్సింలు,ఎఎంసి డైరెక్టర్ అల్లె తిరుపతయ్య,నర్సింలు,శంకర్, వనపర్తి సత్తయ్య, నజీం, పాలకొండ నవీన్, వెంకటయ్య, శేఖర్, నరేష్, నర్సింలు, వెంకట్రావ్, లక్ష్మయ్య, మహిపాల్, యాదయ్య,గ్రామస్తులు పాల్గొన్నారు.



## గార్లపాడును మండలం చేయండి..

### కలెక్టర్‌ను కోరిన పోరాట సమితి సభ్యులు, గ్రామస్తులు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,ఏప్రిల్ 03 ప్రభాతవార్త:**గార్లపాడు గ్రామాన్ని కొత్త మండలంగా ఏర్పాటు చేయాలని గత రెండు సంవత్సరాల నుండి ఉద్యమాలు చేస్తూ జనవరి 23వ తేదీ నుండి నేటివరకు 70 రోజులు రిలే నిరాహార దీక్ష చేస్తూ వచ్చిన మండల పోరాట సమితి సభ్యులు సోమవారం నూతన కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ జి. రవినాయక్‌కు వినతి పత్రం అందజేశారు.దరఖాస్తును కలెక్టర్ పరిశీలించి పూర్తిస్థాయిలో నివేదిక తెప్పించుకుని ప్రభుత్వానికి పంపిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జెఎసి నాయకులు ఎం. రామునాయక్, వెంకటరామిరెడ్డి, ఆంజనేయులు, దమాయపల్లి వెంకటేష్, దమాయపల్లి రాజు, ఊదరి రవి, చంద్రశేఖర్‌రెడ్డి, మోహనచారి, శివానాయక్, దాసునాయక్ పాల్గొన్నారు.



## పదవ తరగతి విద్యార్థులకు గులాబీలతో శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్సై, కానిస్టేబుళ్లు

**మల్దకల్,ఏప్రిల్ 03 ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న పదవ తరగతి పరీక్షలలో భాగంగా సోమవారం మల్దకల్ మండల కేంద్రంలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు ఎస్సై ఆర్. శేఖర్ వారి పోలీస్ సిబ్బంది వినూత్నంగా పోస్టర్లు పట్టుకుని విద్యార్థులకు గులాబీ పువ్వులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎస్సై శేఖర్ మాట్లాడుతూ మీ విజయానికి తొలిమెట్టు పదవ తరగతి పరీక్షలని ఈ పరీక్షలలో ఒత్తిడిని అధిగమిస్తూ మంచి మార్కులతో విజయం సాధించాలని వారు కోరారు. పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగేందుకు ఆయా సెంటర్ల దగ్గర పోలీస్ భద్రత ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.



## ప్రజావాణి ధరఖాస్తులను పరిష్కరించాలని అదనపు కలెక్టర్ మోతిలాల్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 03 ప్రభాతవార్త:**ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ సభావట్ మోతిలాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వివిధ శాఖల సమస్యల పరిష్కారంపై వచ్చిన 36 ఫిర్యాదులను అదనపు కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన ఫిర్యాదును వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు చొరవ చూపాలన్నారు. ప్రజావాణిలో డీఆర్డీఎ పీడీ నర్సింగ్‌రావు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి భూపాల్‌రెడ్డి, ఆయా శాఖల జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.



## విద్యార్థులు ఆందోళన చెందకుండా పరీక్షలు రాయాలి:మాజీ మంత్రి డా.జి.చిన్నారెడ్డి

**వనపర్తి టౌన్,ఏప్రిల్ 03 ప్రభాతవార్త:** 10వ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు పట్టుదలతో పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించాలని మాజీమంత్రి డా.జి.చిన్నారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సర కాలం ఎంతో పట్టుదలతో కష్టపడి చదువుకొని ఎలాంటి ఒత్తిడికి, ఆందోళనకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆయన సూచించారు.10వ తరగతి విద్యార్థులకు తొలి అడుగు అని, అలాంటి పరీక్షలు మంచిగా రాసి మీ తల్లిదండ్రులకు, మీ పాఠశాలకు, పుట్టిన ఊరికి మంచిపేరు తీసుకురావాలని తెలిపారు. విద్యార్థులు పరీక్షలు బాగా రాసి భవిష్యత్తులో ఉన్నత చదువులు చదవాలని ఆయన విద్యార్థులను కోరారు.



## ప్రజావాణి ఫిర్యాదులు త్వరితగతిన పరిష్కరించాలి..

### జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి

**వనపర్తి క్రైమ్,ఏప్రిల్ 03 ప్రభాతవార్త:** ప్రజా కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదుల సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి పోలీసు అధికారులను ఆదేశించారు. వనపర్తి జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుతో ఎస్పీ స్వయంగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకొని సంబందిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిర పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు. ప్రజావాణిలో06 భూఫిర్యాదులు,05 భార్యభర్తలకు సంబందించిన ఫిర్యాదులు,04 పరస్పర దాడులకు సంబంధించిన ఫిర్యాదులు మొత్తం 15ఫిర్యాదులు స్వీకరించినట్లు ఎస్పీ తెలిపారు.



## బాధితులకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

### ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేసిన గోలి శ్రీనివాస్‌రెడ్డి

**వెల్దండ, ఏప్రిల్ 03 ప్రభాతవార్త:**రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం బాధితులకు బాసటగా నిలుస్తోందని బీఆర్ఎస్ రాష్ట్రనాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాలకు వైద్య ఖర్చులను, ప్రమాదవశాత్తు చనిపోతే కుటుంబాలకు ప్రభుత్వం చేయూతనందించడం హర్షదాయాకమని ఆయన అన్నారు. రాఘాయిపల్లి గ్రామానికి చెందిన సామ జానయ్యకు మంజూరైన రూ.28వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేస్తున్నారన్నారు. అదే విధంగా శంకర్‌కొండ తాండకు చెందిన ఇస్లావత్ మాస్య, తుంకిబండ తాండకు చెందిన లాలునాయక్ కుమార్తె ఐశ్వర్యలు మృతి చెందారు. మృతుల కుటుంబాలను గోలి శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ అంజినా యక్, నాయకులు గోరటి శ్రీనివాస్, నాగులునాయక్, వెంకట్‌రెడ్డి, శివకుమార్, గణేష్, నాగేష్, అశోక్, చంద్రశేఖర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.



## కందూరు రామలింగేశ్వర స్వామి హుండీ లెక్కింపు..

**అడ్డాకుల,ఏప్రిల్ 03 ప్రభాతవార్త:** అడ్డాకుల మండల పరిధిలోని కందూరు గ్రామ శివారులో దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ కందూరు రామలింగేశ్వర స్వామి హుండీ ఆదాయాన్ని సోమవారం లెక్కించారు. హుండీ ఆదాయం మొత్తం రూ.4,26,280 లుగా ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ రమేష్ గౌడ్, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# నిజాం పాలనకు ఎదురొడ్డిన తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య

## ఆయన సేవలు స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళ్లాలి:జిల్లా ఛైర్‌పర్సన్ సరిత

**గద్వాల ప్రతినిధి,ఏప్రిల్ 03 ప్రభాతవార్త :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు నిజాం నిరంకుశ పాలనపై పోరాటం చేసిన దొడ్డి కొమరయ్యను ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ సరిత అన్నారు. సోమవారం దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతితో కలిసి దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్పీ ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ముందుండి నడిపించి తెలంగాణ కొరకు పాటుపడిన దొడ్డి కొమరయ్యను తెలంగాణ ప్రభుత్వం గుర్తించి జయంతి ఉత్సవాలను అధికారికంగా చేయడం పట్ల ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. నిజాం నిరంకుశ పాలనను ఎదురొడ్డి తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య అని ప్రశంసించారు. ఆయన సేవలు స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళ్లాలని అన్నారు. జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గర్వకారణమని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటములో అమరుడైన దొడ్డి కొమరయ్య జయంతి ఏప్రిల్ 3,వర్ధంతి జులై 4లను అధికారికంగా నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం 2023 ఏప్రిల్ 2న ఉత్తర్వులు జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, వెట్టి చాకిరి, దోపిడికి వ్యతిరేకంగా పోరాటంలో ధైర్యంగా ఎదుర్కని పోరాటంచేసి తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య ధైర్యాన్ని, సేవలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళ్లాలని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, ఇడి ఎస్సీ కార్పోరేన్ రమేష్‌బాబు,డిపిఆర్‌ఓ చెన్నమ్మ, ఏఓ యాదగిరి, సూపరింటెండెంట్‌లు వరలక్ష్మి, రాజు, బిసి వెల్ఫేర్, కలెక్టరేట్ సిబ్బంది, జిల్లా అధికారులు పాల్గొన్నారు.





దొడ్డి కొమరయ్యకు నివాళులర్పిస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్, కలెక్టర్

# తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య:జెడ్పీ ఛైర్ పర్సన్ శాంతకుమారి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 03 ప్రభాతవార్త:**తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభమవడానికి భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి ఉద్యమంగా పోరాటం మారడానికి దొడ్డి కొమురయ్య అమరత్వమే ప్రధాన కారణమని నాగర్‌కర్నూల్ జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ శాంతకుమారి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దొడ్డి కొమురయ్య జయంతిని అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. సోమవారం దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించి దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ 1927 ఏప్రిల్ 3న ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కడివెండి గ్రామంలో ఒక సాధారణ కురమ కులానికి చెందిన గొర్రెల కాపరుల కుటుంబంలో దొడ్డి కొమురయ్య జన్మించారని, ఆ రైతాంగ వీరుడి అడుగుజాడల్లో నడుద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మోతిలాల్, డీపీఆర్‌ఓ సీతారాం, డీసీఓ పత్యానాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రాంలాల్, కోఆప్షన్ సభ్యులు అహ్మద్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సహాయ అధికారి శ్రీధర్, దళిత సంఘాల నాయకులు ధర్మరాజు, వంకేశ్వరం నిరంజన్, విజయ్, శివుడు, చెన్నయ్య, ఉపాధ్యాయులు లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

**తెలంగాణ తొలి అమరుడు.... దొడ్డి కొమురయ్య....**

**కల్వకుర్తి, ఏప్రిల్ 03, ప్రభాతవార్త:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 96 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.పెద్దయ్యయాదవ్, సర్పంచ్ ఎముక జంగయ్య, ఎంపీటీసీ శోభ శేఖర్‌రెడ్డి, గుండ్లగుట్టపల్లి సర్పంచ్ ఆంజనేయులు హాజరై దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నిజాం పాలనలో సామాన్యుల బ్రతుకులు దారుణంగా ఉండేవి, భూమి పంట పారే నీటిపై జనాలకు హక్కులు ఉండేవి కావని, పట్వారి, పటేల్ చేతుల్లో ప్రజలు ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారని వారు తెలిపారు. సాధారణ కురమ సామాజిక వర్గంలో జన్మించి నిజాం పాలనలో సామాన్యుల పక్షాన పోరాడి తొలి అమరుడిగా చరిత్రలో నిలిచిపోయారని వారు పేర్కొన్నారు.తెలంగాణ ప్రభుత్వం వెంటనే హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసి జనగామ జిల్లాకు దొడ్డి కొమురయ్య పేరుగా నామకరణం చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎముక భగవంతు,ఆనంద్,భరత్, శివశంకర్, శ్రీశైలం, శ్రీరాములు, పి.శేఖర్‌గౌడ్, ప్రభాకర్, శ్రీను, దేవేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



నాగర్‌కర్నూల్‌లో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం



జిల్లెల్లలో దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

# మహిళలకు, చిన్నారుల కోసం ప్రత్యేకంగా స్మృతివనం..

## పార్కు ఓపెన్ జిమ్ పరికరాలను పరిశీలించిన మున్సిపల్ ఛైర్మన్

**గద్వాల ప్రతినిధి,ఏప్రిల్ 03 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులోని రాజీవ్‌మార్గ్ స్మృతి వనం పార్కును గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సహాయ సహకారా లతో కొత్త హంగులతో మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్ స్మృతివనం పార్కు ను ముస్తాబు చేయిస్తున్నారు. ముఖ్యంగా మహిళలు, చిన్నారుల కోసం ప్రత్యేకంగా చేస్తున్న స్మృతి వనం పార్కు, ఓపెన్ జిమ్ పరికరాలను సోమ వారం పరిశీలించారు. ఈ సంద్భంగా ఛైర్మన్ కేశవ్ మాట్లాడుతూ స్మృతి వనంలో ప్రత్యేకంగా మహిళల కోసం ఓపెన్ జిమ్, చిన్నారుల కోసం ఆట సామాగ్రిలను అన్ని హంగులతో నూతనంగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పార్కులో పెరుగుతున్న పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. అదేవిధంగా ప్రతిరోజు పార్కును పరిశుభ్రంగా ఉంచాలని జవాన్లకు,పారిశుద్ధ్య కార్మికులను ఆదేశించారు. వర్షపునీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. పార్కుకు వచ్చే సందర్శకులు ఉదయం, సాయంకాలం వాకింగ్‌కు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సదుపాయాలను కల్పించాలన్నారు. ఈనెల చివరిలోనే పార్కు ప్రారంభోత్సవానికి అని ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు తెలిపారు. ప్రతిఒక్కరు ఈ పార్కును సద్వినియోగం చేసుకోవాలని ఛైర్మన్ కేశవ్ పట్టణ ప్రజలను కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ టి. శ్రీను, నరహరి, శ్రీనివాసులు, శ్రీమన్నారాయణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొట్టు సుధాకర్,రిజ్వాన్, మున్సిపల్ అధికారులు డిఇఏఇ తదితరులు పాల్గొన్నారు.



పార్కును సందర్శిస్తున్న మున్సిపల్ ఛైర్మన్

# సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే..

**కెటిదొడ్డి,ఏప్రిల్03 ప్రభాతవార్త:**గద్వాల నియోజకవర్గం కెటిదొడ్డి మండలంలోని పర్యటనలో భాగంగా మండల పరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించిన లబ్దిదారులకు సీఎం రిలీఫ్ పండ్ చెక్కులను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్దిదారులలో జంగిలప్ప తండ్రి గుండప్పకు చికిత్స నిమిత్తం రూ. 45 వేలు, జమ్మప్ప తండ్రి జంగ్గైల్లప్పకు రూ. 20 వేలు, రవికి రూ. 16 వేలు, ప్రియాంక కొడుగు గోవిందుకు రూ. 16 వేలు, పద్మ భర్త వెంకటేష్‌కు రూ. 16వేలు,నర్సమ్మ భర్త క్రరెప్పకు రూ. 8 వేలు, పద్మమ్మ భర్త హనుమంతుకు రూ. 12 వేల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్య పరిస్థితి బాగోలేక ఆసుపత్రిలో ఖర్చుపెట్టిన వాటికి సంబంధించిన బిల్లులను సీఎం సహాయనిధికి పంపితే సీఎం సహాయనిధి కింద నమోదు చేసుకున్న వారికి లబ్దిదారులకు సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందజేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం ఛైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబురామన్‌గౌడ్, ఎంపిపి మనోరమ, జడ్పీటిసి రాజశేఖర్, వైస్ ఎంపిపి రమకృష్ణనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు ఉరుకుంద, రైతుబంధు సమితి అధ్యక్షుడు హనుమంతు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సీఎం సహాయనిధి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

# మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుదాం...

## -నాగర్‌కర్నూల్ అదనపు కలెక్టర్ మోతిలాల్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 03 ప్రభాతవార్త:**మహనీయులు బాబు జగ్జీవన్‌రామ్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జంయంతి ఉత్సవాలను నాగర్‌కర్నూల్ జిల్లాలో అధికారికంగా ఘనంగా నిర్వహించేందుకు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ మోతిలాల్ సూచించారు. షెడ్యూల్డు కులాల అభివృద్ధి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్‌రామ్, ఏప్రిల్ 14వ తేదీన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు సోమవారం సాయంత్రం కలెక్టరేట్ ప్రజావాణి హాల్‌లో సంఘం నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల జయంతి వేడుకలను అధికారులతో పాటు సంఘ నాయకులు కలిసి సమన్వయంతో పనిచేసి వేడుకలను విజయవంతం చేసేందుకు సంఘ నాయకులతో కలిసి కమిటీ ఏర్పాటు చేసుకుంటున్నట్లు తెలిపారు. జయంతి వేడుకల్లో రాజకీయాలకతీతంగా మహనీయుల త్యాగాలను వారి సేవలను భావి తరాలు స్మరించుకునే విధంగా మాట్లాడాలని సూచించారు. జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సంఘ నాయకుల నుంచి సలహాలు, సూచనలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ మహనీయుల జయంతి ఉత్సవాలకు ఉన్నతాధికారులు తప్పకుండా హాజరు కావాలని కోరారు. కమిటీలో సభ్యులను అణగారిన అన్ని కులాల నుంచి సభ్యులుగా చేర్చుకోవాలని సూచించారు. సమావేశంలో జిల్లా షెడ్యూల్డు కులాల సంక్షేమ అధికారి రాంలాల్, సంఘ నాయకులు కోళ్ల శివ, గుట్ట విజయ్, చెన్నయ్య, పృధ్వీరాజ్, అంతటి కాశన్న, ధర్మరాజు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

# అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలుపుదాం...

## -ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

**కల్వకుర్తి, ఏప్రిల్ 03 ప్రభాతవార్త:** నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలుపాలన్నదే తన లక్ష్యమని ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. ప్రపంచంలో ఎన్నో దేశాలు తిరిగారు కానీ అన్ని వనరులు ఉన్న దేశం భారతదేశమని, ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందితేనే అభివృద్ధి సాధించినట్లు పేర్కొన్నారు. ఆ దిశగా ఐక్యత ఫౌండేషన్ స్థాపించి విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. కల్వకుర్తి మున్సిపాలిటిలోని తిమ్మరాశిపల్లిలో పర్యటించి దేవాలయాలు, పాఠశాల అభివృద్ధి కోసం ఫౌండేషన్ సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. గ్రామాలాభివృద్ధి అన్ని విధాల కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అమెరికా నుంచి వచ్చి గ్రామాలాభివృద్ధికి కృషి చేస్తున్న రాఘవేందర్‌రెడ్డి సేవలు మరువలేనివని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయంతో పాటు పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో తిమ్మరాశిపల్లి కౌన్సిలర్ రవీందర్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పర్వత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సత్యంరెడ్డి, నాయకులు కరుణాకర్‌రెడ్డి, జంగయ్య, పానుగంటి జంగయ్య, సభ్యులు పాటు ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## ఐఎంఐ నెంబర్ల ద్వారా ఫోన్ల గుర్తింపు..

**కల్వకుర్తి, ఏప్రిల్ 03 ప్రభాతవార్త:**కల్వకుర్తి పట్టణంలో సుమారు రెండు వారాల వ్యవధిలో రూ.80వేలు విలువ చేసే ఫోన్లు బాధితులు పోగొట్టుకొని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ రమేష్ ఆదేశాల మేరకు క్రైమ్ టీం కానిస్టేబుల్స్ మొహమ్మద్ నజీర్, మొహమ్మద్ దావుద్‌లు ఎంతో చాకచక్యంతో పోన్లు పోయిన రెండు వారాల్లో ఐఎంఐ నెంబర్ల ద్వారా పోన్లను స్వాధీనం చేసుకొని ఎస్ఐ రమేష్ సమక్షంలో బాధితులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ ప్రజలు పోన్లు కొనుగోలు చేసే సమయంలో బాక్స్‌లో ఉండే ఐఎంఐ నెంబర్ల ద్వారా దొంగలించిన పోన్లను త్వరగా పట్టుకునే అవకాశం ఉంటుందన్నారు.



## ఘనంగా పెద్ద రథోత్సవం..

**కల్వకుర్తి, ఏప్రిల్ 03 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో రెండో అపరభద్రాద్రిగా చారకొండ మండలం శిర్సనగండ్ల శ్రీ సీతా రామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగా వైభవంగా కొనసాగుతున్నాయి. సోమవారం తెల్లవారు జామున స్వాముల వారి పెద్ద రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.రథోత్సవ కార్యక్రమానికి జెడ్పీవైస్ ఛైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్ ముఖ్య అతిథిగా హజరై రథోత్సవాన్ని లాగారు.అనంతరం బాలాజీసింగ్ స్వామి వారిని దర్శించుకొని పూజా కార్యక్రమాలు చేపట్టి దర్శించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ యాతం శ్రీను, నాయకులు వెంకటయ్యయాదవ్, టీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



## కాంగ్రెస్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం..

**మద్దూరు,ఏప్రిల్ 03 ప్రభాతవార్త :** సోమవారం నాడు హాత్ సేహాత్ జోడో కార్యక్రమంలో భా గంగా కాంగ్రెస్ నాయకులు మద్దూరు మండలంలోని కిసాన్‌నగర్ గ్రామ పంచాయతీలో పర్యటించారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ, 2024ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే అన్నివర్గాల వారికి సంక్షేమపథకాల అభివృద్ధి అవుతాయని అన్నారు.అదేవిధంగా ఏకకాలంలో రైతులకు రెండు లక్షల వ్యవసాయ రుణమాఫీ చేస్తా మన్నారు. 5లక్షల రూపాయల వరకు ఆరోగ్యశ్రీ వర్తిస్తుందని, ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తామని, కనీస పింఛను రూ. 5వేలు ఇస్తామని ఇంట్లో అర్హులైన ఇద్దరికి పెన్షన్ ఇస్తామన్నారు. కేవలం 500లకే వంటగ్యా స్ అందిస్తామని హామీలు ఇచ్చారు. 2024లో తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వ స్తుందని నమ్మకం ఉంద న్నారు. కార్యక్రమంలో జడ్పీటిసి రఘుపతిరెడ్డి, ఎంపిపి విజయలక్ష్మి, సం జీవ్ మోమినాపూర్ నర్సింహులు, అల్లిపురం రమేష్‌రెడ్డి, కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, గొర్లోనిబావిపట్నం ఆంజనేయులు, వెంకటయ్య, కొత్తకాపు శ్రీనివాస్‌రెడ్డి, భూనీడ్ శ్రీనివాస్, ఖాజాపూర్ చంద్రప్ప, రహీం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



గ్రామస్తులతో ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

## ఘనంగా శివాజీ మహారాజ్ వర్ధంతి


ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న నాయకులు

**వనపర్తి టౌన్,ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో భార తమాత ముద్దుబిడ్డ, ధైర్యానికి, దేశభక్తికి, ధీరత్వానికి, దైవ భక్తికి మరాఠాసామ్రాజ చక్రవర్తి, మహా పోరాట యోధుడు ఛత్రపతి శివాజీ 343వ వర్ధంతిని , తెలంగాణ సాయుధ పోరాటయోధుడు తెలంగాణ తొలి అమరుడు, తెలంగాణ వేగుచుక్క తెలంగాణ భగత్‌సింగ్ దొడ్డి కొమురయ్య 96వ జయంతిని టీజేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా వాగ్గేయకారుడు రాజారామ్ ప్రకాష్ మాట్లాడుతూ భారతమాత ముద్దుబిడ్డ, బహుజనుల స్ఫూర్తిదాత, జాతి గర్వం చదగ్గ నేత, భారతదేశం గర్వించదగిన మహత్తర పోరాటయోధుడు ఇటువంటి మహత్తర పోరాట యోధుడు మొఘులు సామ్రాజ్యాన్ని గడగడలాడించిన రాజ్ గాడ్ కోటను నిర్మించి బహుజన చక్ర వర్తి అని అన్నారు. భారత మాత గర్వించదగ్గ భారతమాత ముద్దుబిడ్డ అని అన్నారు.మొఘులు సామ్రాజ్యానికి చమరగీతం పాడిన పౌరుషానికి ప్రతీక యువతరానికి స్ఫూర్తి ఛత్రపతి వీర శివాజీ మహారాజ్ అని అన్నారు. మహారాష్ట్ర పరిపాలన మొట్టమొదటి జాతీయ ప్రభుత్వాన్ని నెలకొల్పిన పరిపాలనా దక్షుడు అష్ట సూత్రాలను ప్రకటించిన 17ఏళ్ల వయసులో మొట్టమొదటి యుద్దంచేసి బీజాపూర్ సామ్రాజ్యాన్ని సొంతం చేసుకున్న సాహసవీరుడు అని కొనియాడారు.

**దొడ్డి కొమురయ్య జయంతి:** భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం వీరమరణం పొందిన కడవెండి వీర పుత్రుడు దొడ్డి కొమురయ్య ప్రాణత్యాగం ఎన్నో ప్రజా ఉద్యమాలు ఊపిరి పోసింది. ఆ ఉద్యమ మహానాయకుడు నిత్యం ఉదయించే తొలిపొద్దు దొడ్డి కొమురయ్య అని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ఉద్యమం భూమి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన మహత్తరమైన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిజాం రాజు ఆగడాలను రజాకార్ల నీచ సంస్కృతిని ఎండగడుతూ వెట్టిచాకిరి దోపిడికి వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటం దేశ ముక్కులు రజాకార్లు అత్యాచారాలు వాళ్ల చేతిలో చంపబడిన కుటుంబాల జాగీర్దార్లు, పట్వారీలు, పటేళ్లు, దోపిడీ దేశ ముక్కులు, దేశ్పాండే లు, దొరలు, జమీందార్లు, ప్రజలపై పన్ను పన్నులు చెల్లించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కవిపండితుడు బూరోజు గిరిరాజాచారి, మండ్ల దేవన్న నాయుడు, కావలి బాలస్వామి నాయుడు, నాయకులు విష్ణు, వైఎస్ఆర్‌టీసీ రాష్ట్ర నాయకుడు కోనింటి వెంకటేశ్వర్లు, బీజేపీ పట్టణ నాయకులు సూగూరు రాము, రాజనగరం రాజేష్, పరమేశ్వర చారి, సత్యంచారి, కళాకారుడు నందిమల్ల డప్పు నాగరాజు, యుటిఎఫ్ జిల్లా నాయకుడు సంఘనమోని వెంకటయ్య, వివిధ ప్రజాసంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ఛత్రపతి శివాజీ వర్ధంతి



**ఖిల్లాఘణపురం,ఏప్రిల్ 03 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సామాజిక కార్యకర్త కమ్మరి గోపి ఆధ్వర్యంలో సోమవారం ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. అనంతరం జడ్పీటీసీ సామ్యా నాయక్ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ సాటిలేని వీరుడు మూడు వందల తొం బైకి పైగా యుద్దాలు చేసి ఓటమెరుగని మహాయోధుడని, విరోచిత పోరాటం అంతులేని దేశభక్తితో భారతదేశాన్ని ఏకతాటిపై నిలిపిన మరాఠా వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజు అని అన్నారు. పరస్త్రీలోనూ తల్లిని చూసిన గొప్ప యోధుడని, ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు భూమయ్య, పెద్ద ఆంజనేయులు గౌడ్, రామకృష్ణ, ఆటో డ్రైవర్లు, గ్రామ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖిల్లా పురాతన దేవాలయాలకు పూర్వ వైభవం తేవాలి


పురాతన పద్మనాభ స్వామి దేవాలయంలో బీజేవైఎం నాయకులు

**ఖిల్లాఘణపురం,ఏప్రిల్ 03 ప్రభాతవార్త:** జల్లాఘణపూర్ శివారులో మహ్మద్‌హుస్సేన్‌పల్లి అల్లిపాట గుట్ట వెనకాల ఉన్న పద్మనాభస్వామి ఆలయంలో బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి పురుషోత్తం ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమానికి బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అనుజ్ఞా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పురాతన పద్మనాభ స్వామి ఆలయాన్ని రాష్ట్ర ప్రభుత్వం మరమ్మత్తులు చేసి పూర్వకాలంలో ఎలాగైతే నిత్య పూజలు చేసేవారో అలా అమల్లోకి తీసుకురావాలని, దేవాలయ నిర్మాణానికి దేవాదాయశాఖ నుండి నిధులు కేటాయించి మరమ్మత్తులు చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, బీజేవైఎం మండలఅధ్యక్షుడు గోపాల్, లక్ష్మణ్,ఆంజనేయులు, కార్తిక్,సురేష్, తటిశివ, శ్రీను, సుధాకర్, రాజు, వెంకటేష్, మహేష్, శివ, మహేందర్, ఆనంద్, పర్వతాలు, తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి


కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

**అమరచింత,ఏప్రిల్ 03 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అమరచింత మున్సిపల్ చైర్ పర్సన్ వి.మంగమ్మ నాగభూషణం గౌడ్ అన్నారు. సోమవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని 1వ వార్డులో పురపాలక కార్యాలయంలో కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకొని ప్రభుత్వం ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మహ్మద్ ఖాజ, ఆత్మకూర్ మార్కెట్ చైర్మెన్ ఎస్.ఎ.రాజు, 1వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీ వెంకటేష్, 5వ వార్డు కౌన్సిలర్ బి.ఎస్.రాజ్ కుమారన తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగభద్రత కల్పించాలని శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌కి వినతి




**వనపర్తి టౌన్,ఏప్రిల్ 03 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలందరి జీవితాలలో వెలుగు నింపుతున్న కంటి వెలుగు కార్యక్రమం అనంతరం కంటి వెలుగు కార్యక్రమంలో పనిచేస్తున్న డేటాఎంట్రీ ఆపరేటర్లను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న పీహెచ్‌సీ,సబ్ సెంటర్ లలో, గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రులలో,మెడికల్ కళాశాలలో, ఇతర శాఖ లలో డేటా ఎంట్రీ ఆపరేటర్లను కొనసాగిస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని శాసనమండలి డిప్యూటీ చైర్మెన్ బండ ప్రకాష్ కి వినతిపత్రం అందజేశారు. అదే విధంగా కంటి వెలుగు డీఈఓ సమస్యలను శాసన మండలి డిప్యూటీ చైర్మెన్ దృష్టికి సహకరించిన వనపర్తి జిల్లా మత్స్యకారుల సంఘం ప్రధాన కార్యదర్శి పుట్ట బాలరాజు, సంఘం సభ్యులకు రాష్ట్ర కంటి వెలుగు డేటా ఎంట్రీ ఆపరేటర్ల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

## రెండో విడత కంటి వెలుగును ప్రారంభించిన ఎంపీపీ


కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ కమలేశ్వర్ రావు

**వీపనగండ్ల,ఏప్రిల్03 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో మండల వైద్యాధికారి డా.వంశీకృష్ణ ఆధ్వర్యంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ కమలేశ్వర్ రావు ప్రారంభించారు. డా.వంశీకృష్ణ మాట్లాడుతూ నేటి నుండి ఉమ్మడి మండలంలో కంటి వెలుగు కార్యక్రమానికి 3టీంలు పనిచేస్తాయని అన్నారు. సంపత్‌రావుపల్లి, పెద్దమారు, బొల్లారంలో వైద్య బృందాలు 3టీములుగా పనిచేస్తాయని ఆయన తెలిపారు. ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి కంటి చూపు కల్పించాలనే ఉద్దేశంతో అందరు ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## చిరుధాన్యాల ఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండవచ్చు

●వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 03 ప్రభాతవార్త:** చిరుధాన్యాల ఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండవచ్చునని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్‌పవార్ అన్నారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయం కలెక్టరేట్ సముదాయంలో పోషణపక్షం ముగింపు సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్, జడ్పీటీసీ లు, సర్పంచులు, సీడబ్ల్యూసీ చైర్మెన్ అలివేలమ్మ, జిల్లా అధికారులు డీఈఓ, డీఆర్‌డీఓ, డీఎం,హెచ్ఓ, జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. ఈ సంవత్సరం చిరుధాన్యాల ఆవశ్యకతపై ప్రధానంగా ప్రసంగించారు. ఆహారంలో చిరుధాన్యాలు ఎంతో ఆరోగ్యాన్ని ఇస్తాయని అన్నారు. గర్భిణీలు,బాలింతలు, అనిమీయ లోపంతో ఉండకూడదు ఆరోగ్యంపై ప్రపంచ ఆరోగ్య సంస్థ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో 5మందికి శ్రీమంతాలు చేశారు. చిరుధాన్యాల ఆవశ్యకతపై పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది.పోటీల్లో గెలుపొందిన వారికి ప్రోత్సాహక ధృవపత్రాలు అందజేశారు. అంగన్వాడీ కేంద్రాలు పోషణపై అవగాహన కల్పిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా సంక్షేమ అధికారి మహిళా శిశు, వికలాంగుల, వయోవృద్దుల సంక్షేమశాఖ అధికారులు, పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

●జిల్లా రైతు సంఘం కార్యదర్శి పరమేశ్వరచారి


జిల్లా రైతు సంఘం కార్యదర్శి పరమేశ్వర చారి

**వనపర్తి టౌన్,ఏప్రిల్ 03 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులను దగా చేస్తుందని వనపర్తి జిల్లా రైతు సంఘం కార్యదర్శిపరమేశ్వర చారి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రూ.1లక్ష రుణమాఫీ చేస్తానని, ఎలక్షన్ ముందు చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ నేటి వరకు అమలు చేయకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. బ్యాంకుల్లో రైతులు తీసుకున్న రుణాలకు సంవత్సరం లోపు రెన్యువల్ చేయించుకోక రైతుల సివిల్ స్కోర్‌లు కూడా పడిపోవడంతో పాటు అధిక వడ్డీలు కట్టవలసి వస్తుందని అన్నారు.ప్రభుత్వం మాత్రం రైతులకు ఇప్పుడు రూ.90వేలు రుణమాఫీ చేస్తానని చెప్పి ఇంత వరకు బడ్జెట్ రిలీజ్ చేయడంలేదని, కొందరు రైతులు మాత్రం బ్యాంకు వారి దగ్గరికి వెళ్లి ప్రభుత్వం రూ.90వేలు వరకు రుణ మాఫీ చేస్తానని చెప్పింది కదా మిగిలిన అప్పు చెల్లిస్తాము మాకు లోను క్లోజ్ చేయమని కొందరు రైతులు బ్యాంకు వారిని అడిగితే మాకు ప్రభుత్వం ప్రకటించిన డబ్బు ఇంతవరకు రానేదని, వచ్చినప్పుడు చేస్తామని బ్యాంకు వారు చెప్పడం జరుగు తుందని అన్నారు. కావున సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం రైతులకు మీరు ప్రకటించిన రూ.1లక్ష అసలు, వడ్డీతో సహా బ్యాంకుల వారికి చెల్లించి మాట నిలబెట్టుకోవాలని, రైతులను డిఫాల్ట్‌కాకుండా చేయాలని ఇప్పటికే రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేక పెట్టిన పెట్టుబడి రాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రైతులకు రుణమాఫీ చేస్తేవారికి మేలుజరుగుతుందనిలేనిపక్షంలో రైతులు ప్రభుత్వంపై తిరగ బడే పరిస్థితి ఏర్పడుతుందని ఆయన ఎద్దేవ చేశారు.

## ఖిల్లాలో డిగ్రీ కళాశాల గాలిమాటలేనా..?

●బీఎస్పీ జిల్లా కార్యదర్శి మొల్గర తిరుమలేష్


కలెక్టర్ కార్యాలయం ఎదుట మాట్లాడుతున్న బీఎస్పీ నాయకులు

**ఖిల్లాఘణపురం,ఏప్రిల్ 03 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల నిర్మాణం కొరకు బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి మొల్గర తిరేమలేష్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కి వినతి పత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గత 9ఏళ్లుగా అధికారం చేపట్టిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు డిగ్రీ కాలేజ్ నిర్మిస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట గాలికి వదిలేశారని అన్నా రు. మండల పరిదిలోని చుట్టూ గ్రామాల నుండి సంవత్స రానికి దాదాపు 500మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతూ మహబూబ్‌నగర్ కాని, వనపర్తి కానీ తీవ్ర ఇబ్బం దులు పడుతూ వెళ్తున్నారని, విద్యార్థుల అవస్థలు పట్టించు కోకుండా అధికార పార్టీ మండల స్థానిక నాయకులు కొంద రు కావాలనే డిగ్రీ కళాశాల విషయంలో నాయకులు చోద్యం చూస్తున్నారని అన్నారు. స్థలం లేదు అనే పేరుతో మాయమాటలు చెప్తున్నారు, ఇప్పుడు ఉన్నట్టుండి కూరగాయలు అమ్మే స్థలం గ్రామకంఠం భూమి, ప్రభుత్వ జూనియర్ కళాశాల పక్కన ఆనుకొని ఉన్న స్థలంలో డిగ్రీ కళాశాల నిర్మాణం చేపట్టాలని గతంలో ఎన్నో సార్లు సంబందిత అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని, ప్రస్తుతం ఉన్నఈ మార్కెట్ స్థలంలో కబ్జాలు చేయడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో డిగ్రీ కాలేజ్ నిర్మించే వరకు పోరాడుతామని విద్యార్థుల భవిష్యత్తు కళ డిగ్రీ కళాశాల నిర్మాణానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నాగణమోని చెన్నరాములు ముదిరాజ్, జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ ఇంచార్జీ మొల్గర తిరుమలేష్, ఘణపురం మండల అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్, మండల ఉపాధ్యక్షుడు రమేష్, శ్రీను, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కులాల మధ్య చిచ్చుపెడితే సహించం..

### పెద్దమందడి బీసీ నాయకులు


సమావేశంలో మాట్లాడుతున్న పెద్దమందడి బీఆర్ఎస్ బీసీ నాయకులు

**పెద్దమందడి,ఏప్రిల్ 03 ప్రభాతవార్త:** కులాల మధ్య చిచ్చురేపి మండలంలో ప్రశాంతంగా ఉన్న వాతావరణానికి విఘాతం కలిగిస్తే ఊరుకునేది లేదని పెద్ద మందడి బీసీ నాయకులు హెచ్చరించారు. సోమవారం పెద్దమందడి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ బీసీ నాయకులు మాట్లాడుతూ పెద్దమందడి గ్రామంలో జరిగిన భూ సమస్యకు సంబందించి చట్టపరంగా పెద్దల సమక్షంలో పరిష్కారం చేసుకునేది పోయి పెద్దమందడి సర్పంచ్ వెంకటస్వామి బీసీ నాయకులను తీసుకువచ్చి వారితో ప్రెస్ మీట్‌లు పెట్టించి మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు జగదీశ్వర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డిలను రౌడీ బ్రదర్స్ అనడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. కళాశాలకు, బీసీ హాస్టల్ కు, బైపాస్ రోడ్డుకు జిల్లా రైతు బంధు అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి తనసొంత భూమిని ఉచితంగా ఇచ్చిన సంగతి రాచాల యుగంధర్ గౌడ్ మర్చిపోవద్దని వారు గుర్తు చేశారు. మేఘారెడ్డి, లోక్‌నాథ్‌రెడ్డి, కిచ్చారెడ్డిలతో కలిసి ఫ్లెక్సీలు వేయించుకున్న పెద్దమందడి సర్పంచ్ వెంకటస్వామి బీసీ నాయకుడివి ఎలా అవుతావని వారు ప్రశ్నించారు. సమావేశంలో సగర సంఘం జిల్లా కార్యదర్శి పల్లె సత్యనారాయణ, గొర్రెల పెంపకం దారు సహకార సంఘం డైరెక్టర్ నాగేంద్రం యాదవ్, బీఆర్ఎస్ నాయకులు జానకిరాములు, సురేష్, వెంకటయ్య,సేనాపతి, రాములు,ఉపసర్పంచ్ రామచంద్రయ్య,రాధకృష్ణ, కొమ్ము శ్రీనివాసులు, రవి, తదితరులు ఉన్నారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు



పదవ బెటాలియన్‌లో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి నివాళులర్పించిన బెటాలియన్ పోలీస్ అధికారులు

**ఇటిక్యాల,ఏప్రిల్ 03 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో గల పదవ బెటాలియన్ కమాండెంట్ బి. రాంప్రకాష్ ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు నిరంకుశ పాలనపై పోరాటం చేసిన దొడ్డి కొమురయ్యను ఆదర్శంగా తీసుకోవాలని పదవ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ అనిల్‌కుమార్ వివరించారు. సోమవారం దొడ్డి కొమరయ్య జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమాండెంట్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ భూస్వామ్యపాలనకు వ్యతిరేకంగాపోరాడిన యోధుడు దొడ్డి కొమరయ్య, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తొలి అమరుడై తెలంగాణ ఉద్యమకారులకు ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలిచారని తెలంగాణ ప్రత్యేకరాష్ట్రం సాధించుకున్నామంటే ఇలాంటి ఎందరో మహానుభావుల త్యాగఫలితమే అని గుర్తు చేశారు. కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్‌పెక్టర్లు రాజు, రాజేష్, రాజారావు, రమేష్‌బాబు, శ్రీధర్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలి

●టిపిసిసి కార్యదర్శి కాటం ప్రదీప్ ప్రదీప్‌కుమార్‌గౌడ్


మహిళలతో మాట్లాడుతున్న కాటం ప్రదీప్ ప్రదీప్‌కుమార్‌గౌడ్

**మూసాపేట,ఏప్రిల్ 03 ప్రభాతవార్త:** మూసాపేట మండల పరిధిలోని అచ్చాయిపల్లి గ్రామంలో సోమవారం హాత్ సేత్ హాత్ జోడో యాత్ర కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి టిపిసిసి ప్రధాన కార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి ప్రజల అభివృద్ధి గురించి పట్టించుకునే సోయిలేదన్నారు. ఎప్పుడు చూడు తను ఎలా సంపాదించుకోవాలి, ఎక్కడ ఇసుక దొరుకుతుంది, ఎక్కడ నల్లమన్ను దొరుకుతుంది అనే ఆలోచననే తప్ప నాకు ఓట్లువేసి రెండు సార్లు గెలిపించిన ప్రజలకు నేను కొంచెమైనా అభివృద్ధి చేయాలనే ఆలోచన మచ్చుకైనా లేదన్నారు. ఎమ్మెల్యే పనితీరుపై నియోజ కవర్గ ప్రజలలో తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తమవుతుందని అన్నారు. ఈ బిఆర్ఎస్, బిజెపి పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు అధికంగా పెరిగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రజలలో మార్పు మొదలైందని, ఈ అసమర్థ ప్రభు త్వాల పాలనను అంతమొందించేందుకు ప్రజలు సన్నద్దమయ్యారన్నారు. ప్రజల సమస్యలు పట్టించుకునేది కేవలం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మళ్లీ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతామన్నారు. దేవరకద్ర నియోజకవర్గ స్థానిక ఎమ్మెల్యేపై ప్రజల్లో తీవ్రత వ్యతిరేకత ఏర్పడిందని వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. కార్యక్రమంలో టిపిసిసి ఓబిసి ఉపాధ్యక్షులు టిసి శ్రీనివాస్, కొత్తకోట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరోత్తంరెడ్డి, అచ్చయ్యపల్లి గ్రామ కాంగ్రెస్ నాయ కులు నాగన్న, సతర్ల నాగన్న,శేఖర్, ఖాదర్, రాములు, మన్యంకొండ ఆంజనేయులు, కళారాములు, విజయ్‌కుమార్, బొడి ఖాదర్, చిన్న మన్నెమ్మ, మైబమ్మ, బాలమ్మ, పద్మమ్మ, నాగమ్మ, దేవమ్మ, సుధాకర్, నాగన్న, వీరాస్వామి, నర్సింహులు, జీనుగురాల సాయిలు, యుగేందర్ పాల్గొన్నారు.

## 6న మండల సర్వసభ సమావేశం

**అడ్డాకుల,ఏప్రిల్ 03 ప్రభాతవార్త:** ఈనెల 6వ తేదీన అడ్డాకుల మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ సమావేశం ఉదయం 11 గంటలకు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ మంజుల తెలిపారు. కావున మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ లు, వివిధ శాఖల అధికారులు సకాలంలో హాజరై సర్వసభ సమావేశం విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## పదో తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్

**ఉట్కూర్,ఏప్రిల్ 03 ప్రభాతవార్త:** ఉట్కూర్ మండల పరిధిలోని చిన్న పొర్ల గ్రామంలో సోమవారం నుండి ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలకు హాజరైన విద్యార్థినీ, విద్యార్థులకు సర్పంచ్ మాలిపటేల్ రవిందర్‌రెడ్డి ఆల్ ది బెస్ట్ తెలిపారు. సంవత్సర కాలంపాటు ఎంతో కృషి, పట్టుదలతో 10వ తరగతి పరీక్షలకు సన్నద్ధమయ్యారని, విద్యార్థి దశకు ఎంతో కీలకమైన పరీక్షలకు హాజరవుతున్నందుకు అందరికి ఆల్ దిబెస్ట్ తెలిపారు.ఎలాంటి ఒత్తిడి,ఆందోళనకు గురికాకుండాప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆయన సూచించారు. పరీక్షలు మంచిగా రాసి మంచి గ్రేడింగ్‌లో ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

## ప్రశాంతంగా మొదలైన పదో తరగతి పరీక్షలు


పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు

**మూసాపేట,ఏప్రిల్ 03 ప్రభాతవార్త:** మూసపేట మండల కేంద్రంతో పాటు జానంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రశాంతంగా మొదలైన పదవ తరగతి పరీక్షలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మూసాపేటలో 156 మంది విద్యార్థులకు 154 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని అలాగే జానంపేట ఉన్నత పాఠశాలలో 216 మంది విద్యార్థులకు 216 మంది విద్యార్థులు హాజరై పరీక్ష రాశారని మండల విద్యాశాఖ అధికారి రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. పరీక్షల్లో ఎలాంటి మాస్ కాపీయింగ్‌కు పాల్పడకుండా పోలీస్ సిబ్బంది గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లు పట్టివేత

**వెల్దండ, ఏప్రిల్ 03 ప్రభాతవార్త:** మండల పరిధిలోని భైరాపూర్ గ్రామ వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం. ఆదివారం మధ్యరాత్రి భైరాపూర్ వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న గోరటి వెంకటేష్, గూడురు లక్ష్మయ్య, వరికుప్పల కృష్ణయ్యలకు చెందిన ట్రాక్టర్లను బొల్లంపల్లి చౌరస్తా గుండాల సమీపంలో పట్టుకొని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**వెల్దండ, ఏప్రిల్03 ప్రభాతవార్త:** వెల్దండ మండలం తుంకిబండతాండకు చెందిన లాలునాయక్ కుమార్తె ఐశ్వర్య ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం ఎంతో బాధకరమని, ఆ కుటుంబానికి తీరని లోటు అని, ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. ఫౌండేషన్ ద్వారా రూ.5వేలు మృతురాలి కుటుంబానికి సురేష్‌రెడ్డి అందించారు. కార్యక్రమంలో కొండలుయాదవ్, చందర్, లక్ష్మణ్, నరేష్, చందు, రంజాన్, రమేష్‌నాయక్ తదితరులు ఉన్నారు.

## ప్రశాంత వాతావరణంలో 10వ తరగతి పరీక్షలు

**వెల్దండ, ఏప్రిల్ 03 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్, మోడల్ పాఠశాలల్లో సోమవారం ప్రశాంత వాతావరణంలో 10వ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. వెల్దండ మండలంలో నిర్వహించిన 10వ తరగతి పరీక్షలకు 100 శాతం విద్యార్థులు హాజరైనట్లు పరీక్ష చీఫ్‌సూపరింటెండెంట్లు పర్వతాలు, అంజయ్యలు తెలిపారు. పరీక్ష కేంద్రాలను జేడీ విజయలక్ష్మి, తహసీల్దార్ చంద్రశేఖర్లు తనిఖీ చేశారు. ఇన్విజిలేటర్లకు సూచనలు, సలహాలు అందించారు.

## దేవాలయాభివృద్ధికి విరివిగా కృషి చేస్తున్న ఐక్యత చైర్మన్

**వెల్దండ, ఏప్రిల్ 03 ప్రభాతవార్త:** గ్రామాలు, తాండాల్లో అసంపూర్తిగా నిలిచిపోయిన దేవాలయాలాభివృద్ధికి విరివిగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్‌రెడ్డి అన్నారు. వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో వెలిసిన పోచమ్మ ఆలాయాభివృద్ధి పనులకు రూ.2.50లక్షలు అందిస్తానని హామీ ఇచ్చి మొదటి విడతలో రూ.50వేలు, సోమవారం రూ.2లక్షల చెక్కును ఆలయ నిర్వాహకులకు వరప్రసాద్‌రెడ్డి అందించారు. కార్యక్రమంలో యాదగిరి, జయంత్‌రెడ్డి, సుఖజీవన్‌రెడ్డితో పాటు తదితరులు ఉన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై తేల్చండి

### బిజెపి కార్యాలయాన్ని ముట్టడించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,ఏప్రిల్ 03 ప్రభాతవార్త :** ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణపై తేల్చాలని డిమాండ్ చేస్తూ మహబూబ్‌నగర్ జిలాల కేంద్రంలోని బిజెపి కార్యాలయాన్ని ఎమ్మార్పీఎస్ నాయకులు ముట్టడించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి కార్యాలయాల ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులోభాగంగా మహబూబ్‌నగర్ బిజెపి కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోపే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెడతామని చెప్పి మోసం చేసిందని తెలిపారు. ఎమ్మార్పీఎస్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇంచార్జి టైగర్ జంగయ్య మాట్లాడుతూ చట్ట సభల్లో రిజర్వేషన్ బిల్లు పెట్టకపోతే గ్రామాల్లో బిజెపి నాయకులను తిరగనివ్వమని హెచ్చరించారు.

## అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన మాజీ ఎంపీపీ

**అమరచింత,ఏప్రిల్ 03 ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా వేసవికాలం దృష్ట్యా బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబలి కేంద్రాన్ని మాజీ ఎంపీపీ డా.మొగిలి శ్రీధర్ గౌడ్ ప్రారంభించారు.ఈకార్యక్రమంలో ఆత్మకూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ గాయిత్రి రవికుమార్ యాదవ్, వైస్ చైర్మెన్ విజయ్‌భాస్కర్ రెడ్డి, కమీషనర్ బీఎన్‌కె రమేష్, ఎమ్ ఆర్ ఓ సింధూజ, పీఏసీఎస్ చైర్మెన్ లక్ష్మీకాంత్ రెడ్డి, వైస్ ఎంపీపీ కోటేష్, కౌన్సిలర్ చెన్నయ్య,పోశన్న, మండ్ల రామకృష్ణ,కోఆప్షన్‌రియాజ్, మండల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## దొడ్డి కొమురయ్యకు ఘన నివాళి



ఎస్పీ కార్యాలయంలో దొడ్డి కొమురయ్యకు నివాళులర్పిస్తున్న ఎస్పీ

**నారాయణపేట ప్రతినిధి,ఏప్రిల్ 03 ప్రభాతవార్త:** సోమవారం ఉదయం జిల్లా ఎస్పీ కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు పోలీస్ అధికారులు దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణలో స్వయం పాలన ఆకాంక్షలకు ఊపిరిలూదిన సాయుధ పోరాట కాలపు తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని వారి త్యాగం చిరస్మరణీయమని అన్నారు. దొడ్డికొమురయ్యను స్ఫూర్తిగా తీసుకుని నిరుపేదలకు న్యాయం అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో డిసిఆర్‌బి డీఎస్పీ వెంకటేశ్వరరావు, దేవర మల్లప్ప, ఎస్‌బి సిఐ రామ్‌లాల్, ఆర్‌ఐలు డేవిడ్ విజయ్‌కుమార్, కృష్ణయ్య, ఆఫీస్ సూపరింటెండెంట్ శంకర్‌లాల్, ఎస్సై రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామసర్పంచ్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు ఫిర్యాదు



**నారాయణపేట ప్రతినిధి,ఏప్రిల్ 03 ప్రభాతవార్త :** మక్తల్ మండలం పంచదేవపాడు గ్రామానికి చెందిన సర్పంచ్ కల్పన కృష్ణమాచారి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే పంచదేవపాడు గ్రామంలో 35సంవత్సరాల క్రితం సర్వే నంబర్ 144 ఆ.లో గ్రామానికి చెందిన రాములు వెంకటయ్యగౌడ్, పరశురాములు గౌడ్ల దగ్గర గ్రామస్తులు కొందరు 62,50 ఫీట్లు కొందరు కొనుగోలు చేయడం జరిగిందని, అదేవిధంగా రెండో విడతగా 30, 35 ఫీట్లుగా మరో నలుగురు యజమాని నుంచి కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. గ్రామాలలో అప్పుడు సాదాబైనా పేపర్లలో రాయించుకోవడం జరిగిందని ఇది రిజిస్ట్రేషన్ చేయలేదని యజమాని రిజిస్ట్రేషన్ చేస్తానని నమ్మబలికి అమ్మడం జరగిందని కాని ఇప్పుడు రిజిస్ట్రేషన్ చివరి చేయకుండా ఆ రహదారి గుండా గ్రామ సర్పంచ్ కార్యదర్శి రోడ్డు వేయడం కొరకు గ్రామ సభలో తీర్మాణం చేసి పనిని ప్రారంభించడం సదరు యజమాని సర్పంచ్‌పై పంచాయతీ సెక్రెటరీపై కోర్టులో వేసి వేదింపులకు గురి చేస్తున్నారని రోడ్డు వేయడానికి అక్కడికి ఎవరైనా వెళ్తే దాడి చేస్తున్నారని ఆరోపించారు.సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో గ్రామానికి చెందిన వెంకటేశ్, గోలప్ప,పూలమప్ప,వెంకటయ్య, సత్యమ్మ, లక్ష్మి ఉన్నారు.

## సివిల్ ఫిర్యాదులను కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలి : జిల్లా ఎస్పీ



**నారాయణపేట ప్రతినిధి,ఏప్రిల్ 03 ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు నిర్వహించారు. సోమవారం మొత్తం జిల్లాలో 7ఫిర్యాదులు బాధితుల నుండి స్వీకరించి వాటిని చట్ట ప్రకారం పరిశీలించాల్సిందిగా సిఐ, ఎస్సైలకు సూచించారు. భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని ఫిర్యాదుదారులకు ఎస్పీ సూచించారు. బాధితులు తీసుకువచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్‌లో ఉంచరాదని, వాటిని వెంటనే పరిష్కరించాలని ఫోన్‌లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలుకూడా పెరుగుతున్నాయని ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## పల్లెపల్లెకు ఓబీసీ ఇంటింటికి బీజేపీ పోస్టర్ విడుదల

**ఖిల్లాఘణపురం,ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** పల్లె పల్లెకు ఓబీసీ ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో భాగంగా వాల్ పోస్టర్, కరపత్రాలను బీజేపీ ఓబీసీ మండల అధ్యక్షుడు వెంకటరమణ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా బీజేపీ ఓబీసీ జిల్లా కార్యదర్శి ఆశన్న మాట్లాడుతూ 9ఏళ్ల కేసీఆర్ పాలనలో బీసీలను అన్ని రంగాల్లో అణిచివేసి రాజకీయంగా, ఆర్థికంగా, విద్యాపరంగా అణచివేయడం జరిగిందని అన్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో 50% జనాభ ఉన్న బీసీ లకు కేవలం ముగ్గురు మంత్రులు మాత్రమే ఉంటే కేసీఆర్ సామాజిక వర్గానికి చెందిన వారు నలుగురు మంత్రులుగా ఉన్నారు. అదే మన ప్రధానమంత్రి నరేంద్రమోదీ మొదటిసారి కేంద్ర మంత్రివర్గంలో 27మంది ఓబీసీలకు స్థానం కల్పించారు. ఇది ఓబీసీ వర్గాల ఆకాంక్షల పట్ల మోదీ ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనం అని కొనియాడారు. అదే విధంగా అన్ని కులవృత్తులకు బీజేపీ ప్రభుత్వం భరోసా కల్పించింది అని తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ సర్కాఉ రావడం ఖాయమని కేసీఆర్ పాలనను ప్రజలు నమ్మడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బుచ్చిబాబుగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, బీజేపీ మండల ఓబీసీ మోర్చ ఇంచార్జీ మండల ప్రధాన కార్యదర్శి శివ శంకర్, జిల్లా గిరిజన మోర్చఅధ్యక్షుడు గోపి నాయక్,మండలయువమోర్చ అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, పాల్గొన్నారు.

## తొలి తెలంగాణ అమరుడు దొడ్డి కొమురయ్య

**ఖిల్లాఘణపురం,ఏప్రిల్3 ప్రభాతవార్త:** దొడ్డి కొమురయ్య తెలంగాణ తొలి అమరవీరుడు తెలంగాణ ప్రభుత్వం అధికారకంగా దొడ్డి కొమురయ్య జయంతి నిర్వహించడం ఎంతో గొప్ప విషయమని సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కొమురయ్య జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం రజక సంఘం జిల్లా అధ్యక్షుడు విజయ్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు, విప్లవకారుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు. మామూలు గొర్ల కాపరుల కుటుంబంలో పుట్టి జనగామ జిల్లాలో కడివెండి గ్రామంలో బీద కుటుంబంలో జన్మిచడం జరిగిందని గుర్తు చేశారు. కడవెండిలో విసునూరు దేశముఖ రామ చంద్రారెడ్డి తల్లి జానకమ్మ దొరసాని ఉండేదని, ఆమె ప్రజటల పట్ల వ్యతిరేకంగా అహంకారం దురుసుతనంతో వెట్టి చాకిరి చేయించుకొని ప్రజలకు వడ్డీలకు ఇచ్చి అధిక వడ్డీలు వసూలు చేసి అనేక శిక్షలు,కఠోర దాడులు చేయించేదని, దొడ్డి కొమురయ్య వెట్టి చాకిరి బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తన వంతు పాత్రలో ప్రజల్లో స్ఫూర్తి తగిలించి నిజాముద్దులకు చెప్పాలన్న సైనికుల తూటాలకు బలి అయిన తొలి అమరుడు, తెలంగాణ తొలి విప్లవ వీరుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు. తెలంగాణ విప్లవవీరుడు దొడ్డి కొమురయ్య గొప్ప పోరాటయోధుడు విప్లవ జాలాల రగిలించి తెలంగాణ ప్రజలకు బానిసత్వ వెట్టి చాకిరి విముక్తి చేసిన గొప్పపోరాట యోధుడు, అతిచిన్న వయస్సులో కేవలం 19ఏళ్ల వయస్సులోనే తూటాలకు బలైన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల జిల్లా అధికారి సుబ్బారెడ్డి, కృపనందం, రాములు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు : ఎంఈఓ

**తెల్కపల్లి,ఏప్రిల్ 03 ప్రభాతవార్త:** మండలంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయని మండల విద్యాధికారి ఎస్.చంద్రుడునాయక్ తెలిపారు. మొత్తం మండలంలో నాలుగు సెంటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం 764 మంది విద్యార్థులకు గాను 763 మంది విద్యార్థులు మొదటిరోజు పరీక్ష రాసినట్లు తెలిపారు. ఒకరు గైర్హాజరైనట్లు తెలిపారు. సెంటర్ల వారిగా మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 193 మంది విద్యార్థులు తెల్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 163 మంది విద్యార్థులు, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో 220 మంది విద్యార్థులు, కెకెరెడ్డి ఉన్నత పాఠశాలలో 184 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు వారు తెలిపారు. ఒక్కో పరీక్ష కేంద్రానికి డిపార్టుమెంట్ ఆఫీసర్ చీఫ్ సూపరింటెండెంట్‌తో పాటు ఇన్విజిలేటర్లను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. పరీక్ష సెంటర్‌ల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 144 సెక్షన్ అమలు చేసినట్లు వారు తెలిపారు.

# ప్రమాదాలకు ప్రథమ చికిత్స అత్యవసరం

**●గద్వాల జిల్లా ఎస్పీ సృజన ●పుటాన్‌దొడ్డి రైతు వేదికలో పోలీస్ సిబ్బందికి, డ్రైవర్లకు అవగాహన**



సిపిఆర్ పద్ధతి ప్రమాదంపై చేయాల్సిన ప్రథమ చికిత్సపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

**ఇటిక్యాల,ఏప్రిల్ 03 ప్రభాతవార్త:** ఎప్పుడైనా, ఎక్కడైనా ప్రమాదాలు పాముకాటు, విద్యుత్ షాక్, గుండెపోటు వంటివి జరిగినప్పుడు మొదటగా మనం మానవత్వంతో ప్రథమ చికిత్స అందించాలని అలగే గుండెపోటు రావడం ఎక్కువగా చోటు చేసుకుంటుందని వారిని సిపిఆర్ పద్ధతిలో చికిత్స అందిస్తే వారి ప్రాణాలను కాపాడవచ్చని జిల్లా ఎస్పీ సృజన వివరించారు. సోమవారం మండల పరిధిలోని కోదండపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని పుటాన్‌దొడ్డి రైతు వేదికలో ప్రమాద సమయంలో చేయవలసిన ప్రథమ చికిత్సపై పోలీస్ సిబ్బంది, ఆటో, కారు, వాహనాల డ్రైవర్లకు, హైవే అథారిటీ సిబ్బందికి, ప్రజలకు ఏర్పాటు చేసిన శిక్షణ సమావేశానికి జిల్లా ఎస్పీ సృజన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రహదారులపై లేదా ఎక్కడైనా,ఎప్పుడైనా ప్రమాదం, విద్యుత్‌షాక్, ఫిట్స్, గుండెపోటు వంటివి జరిగినప్పుడు అత్యవసర సమయంలో ప్రథమ చికిత్స అందించాలని అలాగే గుండెపోటుకు సిపిఆర్ పద్ధతిలో ప్రథమచికిత్స చేసినచో ప్రాణాలు కాపాడాలని ఎస్పీ వివరించారు.అదేవిధంగా చాలామంది రోడ్డు ప్రమాదాలలో సమాచారం ఇస్తే సాక్షులుగా చేర్చి కోర్టులకు పిలుస్తారని అపోహ ఉందని అది నిజం కాదని రోడ్డుప్రమాదాల సమాచారం ఇచ్చిన వారిని మళ్లీ ఎప్పుడు కూడా వారిని పిలవడం జరగదని ఈ విషయాన్ని ప్రజలు గ్రహించాలని కోరారు. జాతీయ రహదారి వెంట చాలా గ్రామాలు ఉన్నాయని ఆయా గ్రామాల ప్రజలు రహదారిపైకి వచ్చే సమయంలో చిన్నచిన్న పొరపాట్ల వల్ల ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధాకరమన్నారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురై మరణిస్తే ఆకుటుంబంలో తీరని వేదన మిగులుతుందని అంతేకాక ఆ కుటుంబ పెద్దను కోల్పోయి ఆ కుటుంబం వీధిన పడుతుందన్నారు.రహదారులపై ప్రమాదకరమైన చోటును గుర్తించి ప్రమాదాలు ఎక్కువగా చోటు చేసుకునే రహదారుల్లో నివారణ కోసం రక్షణ చర్యలు ఏర్పాటు చేస్తా మని ఎస్పీ అన్నారు. ఈసందర్భంగా ప్రమాదాలు, గుండెపోటు వంటివి చోటు చేసుకున్నప్పుడు చేయ ల్సిన ప్రథమ చికిత్స, సిపిఆర్ పద్ధతిపై పోలీస్ సిబ్బందికి, డ్రైవర్లకు, ప్రజలకు ఏ విధంగా ప్రథమ చికిత్స చేయాలో స్వయంగా వారితో చేయించారు. కార్యక్రమంలో రోడ్డు సేఫ్టీ వింగ్ డీఎస్పీ చంద్రబాను, డీఎస్పీ రంగస్వామి,సిఐలు శివశంకర్,శ్రీనివాస్, చంద్రశేఖర్, ఎస్సైలు వెంకటస్వామి, సంతోష్, బాలరాజు, పోలీస్ సిబ్బంది, డ్రైవర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

**● వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



బాలుర ఉన్నత పాఠశాలను తనిఖీ చేస్తున్న కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 03 ప్రభాతవార్త:** 10వ తరగతి విద్యార్థులు నిర్భయంగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. సోమవారం 10వ తరగతి పరీక్షలు ప్రారంభం కాగా వనపర్తి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు తెలుసుకున్నారు. విద్యార్థులకు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్ తదితర వాటిపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య: జిల్లా కలెక్టర్...** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం ఐడీఓసీ మందిరంలో బీసీ



సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య జయంతి వేడుకల్లో పాల్గొని దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అన్నారు. దొడ్డి కొమురయ్య జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలో 1927 ఏప్రిల్ 3న జన్మించారని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభానికి భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి ఉద్యమంగా మారడానికి దొడ్డి కొమురయ్య అమరత్వమే ప్రధాన కారణమని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తరువాత మహనీయులను, పోరాట యోధులను స్మరించుకునే జయంతి వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ గట్టుయాదవ్, అధికారులు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం లబ్ధిదారులకు ఇండ్ల పట్టాల పంపిణీ



ఉదండాపూర్ గ్రామంలో ప్రజలతో మాట్లాడుతున్న తహసీల్దార్

**ఇటిక్యాల,ఏప్రిల్ 03 ప్రభాతవార్త:** ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ స్థలాల్లో ఇండ్ల ప్లాట్ల పట్టాల పంపిణీ చేయడం జరుగుతుందని అదేవిధంగా డిఎప్ పద్ధతిలో ఎంపిక చేస్తున్నట్లు తహసిల్దార్ సుబ్రహ్మణ్యం తెలిపారు. సోమవారం మండల పరిధిలోని ఉదండాపూర్ గ్రామంలో సర్వే నంబర్ 90.91లో 5 ఎకరాల భూమిని పదివేల క్రితం పేదలకు ఇండ్ల స్థలాల పంపిణీ కోసం అలాగే షాబాద్ గ్రామంలో సర్వే నంబర్ 113లో 5 ఎకరాల భూమిని పేదల ఇళ్ల స్థలాల కోసం అప్పటి ప్రభుత్వం భూమిని కొనుగోలు చేసింది. ఈ భూములలో ఇప్పటి వరకు లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ చేపట్టకపోవడంతో కొత్తగా ప్రభుత్వం అర్హులైన వారికి ఇండ్ల స్థలాలను ఇచ్చేందుకు ముందుకు రాగా అటు ప్రభుత్వ భూముల్లో పేదలకు ఇండ్ల పట్టాలను అర్హులైన వారికి ఇచ్చేందుకు సర్వే నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం తహసిల్దార్ సుబ్రహ్మణ్యం,ఆర్ఐ సుదర్శన్‌రెడ్డి,ఉదండాపూరం,షాబాద్ గ్రామాలలో ప్రభుత్వ ఇండ్ల స్థలాలను పరిశీలించి ఉదండాపూర్ గ్రామంలో దళితులతో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన వారికి ఇండ్లప్లాట్ల పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుందని అలాగే డిప్ పద్ధతిలో కేటాయిస్తున్నట్లు గతంలో ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు పొందిన వారికి కొత్తగా ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేసే అవకాశం లేదని వారికి తహసిల్దార్ సుబ్రహ్మణ్యం వివరించారు. ఈసందర్భంగా దళితులు తహసిల్దార్‌తో మాట్లాడుతూ అందరికీ ఇండ్ల పట్టా పంపిణీ జరిగేలా చూడాలని మేమంతా కలిసి నిర్ణయం తీసుకున్నామని ప్రభుత్వం ఉన్న స్థలంలో అందరికి ప్లాట్లు వచ్చేలా చూడాలని తహసిల్దార్‌ను ఆరు కోరారు.

## బహుజన సమాజ్ పార్టీ అలంపూర్ నియోజకవర్గ కోశాధికారిగా నియమితులైన నాగేశ్వర్‌రెడ్డి

**అలంపూర్,ఏప్రిల్ 03 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు ఎంసి కేశవరావు ఆధ్వర్యంలో సోమవారం రాజోలి మండలం తూర్పు గార్లపాడుకు చెందిన ప్రముఖ జర్నలిస్టు నాగేశ్వర్‌రెడ్డి బహుజన సమాజ్ పార్టీ అలంపూర్ నియోజకవర్గ కోశాధికారిగా నాగేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ నాయకుల లోపం, నాయకత్వ లోపం ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి చెందించాలంటే అదికేవలం బహుజన నాయకులు అధికారంలోకి వస్తేనే సాధ్యమన్నారు.ప్రజలను ఓట్లు వేసే యంత్రాలుగా చూస్తున్న నాయకులకు ఓటు వేద్దామా, సామాన్య ప్రజలను సైతం లీడర్లుగా మార్చే మహనీయుల పార్టీకి ఓటేద్దామా, ఇంకెంతకాలం ఈ కుటుంబ పాలనకు, మతతత్వ పాలకు ఓటేద్దాం, తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బిసి,మైనార్టీ, అగ్రవర్ణాల్లోని పేదల్లో ఎంతోమంది అర్హత ఉన్న అవకాశాలు లేని నాయకులు ఉన్నారు. రేపటి తరాల భవిష్యత్తుకోసం ఓటు విలువలను చాటి చెప్పేందుకు ఓటేద్దామా ఇంకెంతకాలం బానిసలుగా ఉందాం, రండి కదలిరండి చైతన్యవంతులై ముందుకు రండి రెపరెపలాడే నీలి జెండాను చేతబట్టి రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కులను బహుజన్ సమాజ్ పార్టీలో మన వాటాను రేపటి తరాల భవిష్యత్తుకు అందించడం కోసం పోరాటం చేద్దాం రండి మన ఓట్లతో గద్దెనెక్కి మన మీద పెత్తనం చేలాయించే వారికి బుద్ధి చెబుదాం రండని ఇప్పుడు గనక మనం మేలుకోకపోతే రాష్ట్రం మరో 40 ఏళ్ల అభివృద్ధిలో వెనక్కి వెళ్లే అవకాశం ఉందన్నారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, బహుజన తెలంగాణ కోసం అలుపెరగని కృషి చేస్తున్న మన నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ గెలుపుకు కృషి చేయడానికి ప్రతి ఒక్కరు బహుజన తెలంగాణ ఉద్యమంలో ఉద్యమ కాగడాలై ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో అలంపూర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రవిచంద్ర, వడ్డేపల్లి మండల నాయకులు జలంధర్, నాగేష్, రాజోలి మండల నాయకులు వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.



నియామక పత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

## ముంపు బాధితుల పునరావాసాలకు అవసరమైన చర్యలు వేగవంతం



స్థల పరిశీలన చేస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి,ఏప్రిల్ 03 ప్రభాతవార్త :** సోమవారం మధ్యాహ్నం మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, ఇతర అధికారులతోకలిసి మక్తల్ మండలంలోని అనుగొండ పునరావాస కేంద్రాన్ని పరిశీలించారు. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు బ్యాక్ వాటర్ పక్కనే ఉన్న అనుగొండ గ్రామ నది పరివాహక ప్రాంతం పునరావాస కేంద్రంకై ఇదివరకే దాదాపు 80ఎకరాలలో స్థలం గుర్తించడం జరిగిందన్నారు. పునరావాస కేంద్రంలో మౌలిక వసతుల ప్రక్రియ ప్రారంభించి త్వరగా వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల పునరావాసం కోసం 611 గృహాలకై లే అవుట్ తయారు చేసి ఇవ్వాలని కలెక్టర్ అన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ పునరావాస కేంద్రంలో మౌలిక సదుపాయాల ఏర్పాటుకై సభ ఏర్పాటు చేసి కులాల వారిగా లేదా అందరు సమిష్టిగా కలిసి తీర్మాణాలు చేసుకోవాలన్నారు. తీర్మాణం కాపీని సంబంధిత అధికారులకు అందజేయాలని ఎమ్మెల్యే తెలిపారు. పునరావాసానికి కావాల్సి అన్ని ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు.ఇదివరకే కేటాయించిన ఎస్సీ కాలనీ లోని వారికి 46 ఇండ్లకు సంబంధించిన పత్రాలను వారికి ప్రొసీడింగ్ కాపీలను అందజేస్తామన్నారు.పరిశీలన సందర్భంగా ఆర్డీఓ రామచందర్,రవిందర్‌రెడ్డి, ఎంపిపి తదితరులు ఉన్నారు.

## వీఓఏ మృతి పట్ల సంతాపం

**పాన్‌గల్,ఏప్రిల్ 03 ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిక్కేపల్లి గ్రామానికి చెందిన వీఓఏ రాణి అనారోగ్యంతో మృతి చెందింది. కాగా సమాచారం అందుకున్న వీఓఏ ల జిల్లా మండల సంఘం నాయకులు చిక్కేపల్లి గ్రామానికి చేరుకొని ఆ కుటుంబాన్ని పరామర్శించి రూ.30,500 కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వెంకటయ్య జిల్లా కోశాధికారి దేవేంద్ర, గోపాల్‌పేట మండలం బాలరాజు, పాన్‌గల్ మండల అధ్యక్షుడు రాజయ్య గౌడ్, మండల కార్యదర్శి శ్రీను, గోవర్ధన్ రెడ్డి, బాలరాజు, చిన్నంబావి మండలం ఏపీఎమ్ మద్దిలేటి, పాన్‌గల్ మండలం సీసీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సలేశ్వరం జాతర ఉత్సవాల ఏర్పాట్లు పూర్తి



సలేశ్వరం జాతర ఏర్పాట్లు పూర్తి చేస్తున్న దృశ్యం

**లింగాల,ఏప్రిల్3 ప్రభాతవార్త:** సలేశ్వరం లింగమయ్యను దర్శించుకోవడానికి వెళ్తున్న భక్తుల కోసం ఏర్పాట్లు చేసినట్లు సర్పంచ్ నీలవేణి తెలిపారు. సోమవారం మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామం మీదుగా వెళ్లే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు బాటను శుభ్రం చేయించారు. 5వ తేదీ నుండి 7వ తేదీ వరకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో భక్తులకు త్రాగునీరు వసతి కల్పిస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. అదేవిధంగా హైదరాబాద్ వాస్తవ్యులు మూలవిరాట్5,6తేదీలలో భక్తుల కోసం అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## 5వ తరగతి విద్యార్థి ఆత్మహత్య



చెట్టుకు ఉరిపోసుకొని ఆత్మహత్య చేసుకున్న అనిల్

**వీపనగండ్ల,ఏప్రిల్ 03 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని పుల్గర్‌చర్ల గ్రామంలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెళితే ఎస్సై రామన్ గౌడ్ వివరాల ప్రకారం బక్కన్న, పద్మమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. చిన్నకుమారుడు అనిల్ 12 సంవత్సరాలు. పెబ్బేరు మండలంలోని ఓ ప్రైవేట్ స్కూల్‌లో 5వ తరగతి చదువుతున్నాడు. ఆదివారం స్వగ్రామానికి వచ్చిన అనిల్ మధ్యాహ్నం ఇంటి నుండి బయటకు వెళ్లిన సాయంత్రం వరకు ఇంటికి రాకపోగా తల్లిదండ్రులు వెతకగా ఊరి అవతల ఒక చెట్టుకు ఉరిపోసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లుగా గుర్తించారని ఎస్సై రామన్‌గౌడ్ తెలిపారు. ఈ విషయంపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## 10న పురపాలక సంఘం మార్కెట్ వేలం

**వనపర్తి టౌన్,ఏప్రిల్3 ప్రభాతవార్త:** వనపర్తి పురపాలక సంఘమునకు సంబంధించిన 2023-24 సంవత్సరానికి గాను మార్కెట్ వేలానికి 1)రోజువారి మార్కెట్ (తైబజార్) 2) వారపుసంత (పశువుల సంత) 3)జంతువధశాల (కమేళా) తదితర వాటికి ఈనెల 3న బహిరంగవేలం నిర్వహించడానికి నిర్దేశననుసరించి ప్రకటనలు ఇవ్వడం జరిగింది కానీ పై తెలిపిన వేలానికి సంబంధించిన దరఖాస్తులు రానందున అట్టి వేలాన్ని వాయిదా వేయడం జరిగిందని తదుపరి రోజూవారి మార్కెట్, వారపుసంత, జంతువధశాల తదితర వాటికి ఈనెల 10న సోమవారం మధ్యాహ్నం 3గంటలకు మున్సిపల్ కార్యాలయం వనపర్తిలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు పురపాలక సంఘంవనపర్తి కమీషనర్‌విక్రమసింహారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రశాంత వాతావరణంలో పదో తరగతి పరీక్షలు

**లింగాల,ఏప్రిల్ 03 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని పదవ తరగతి మొదటి పరీక్ష సోమవారం ప్రశాంత వాతావరణంలో కొనసాగాయి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేంద్రంలో 107 విద్యార్థులకు గాను 107 మంది విద్యార్థులు హాజరయ్యారు. అదేవిధంగా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన కేంద్రంలో 150 మంది విద్యార్థులకు గాను 150 మంది విద్యార్థులు హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ నర్సింహరావు, నరెందరరావు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు తగు ఏర్పాట్లు చేశారు.

## బీజేపీ ఎస్సీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ద్వారాపోగు నారాయణ

**వనపర్తి టౌన్,ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** బీజేపీ ఎస్సీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శిగా వనపర్తి పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు ద్వారపోగు నారాయణను నియమించడం జరిగింది. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షుడు ఆగుపోగు కుమార్, బీజేపీ జిల్లా ప్రధాన కారనయదర్శి డా.నారాయణ చేతులమీదుగా నియామకపత్రం అందజేసి నట్లు ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షుడు ఆగుపోగు కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శిగా నియమించబడ్డ ద్వారపోగు నారాయణ మాట్లాడుతూ నాపై నమ్మకంతో గురుతరమైన బాద్యత అందించిన ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు బాష, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శ్రుతి, జిల్లా ఇంచార్జీ బోసుపల్లి ప్రతాప్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు డా.ఎ.రాజవర్దన్ రెడ్డి, రాష్ట్ర నాయకులకు, కోర్ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఇచ్చిన బాద్యతకు కట్టుబడి నిరంతరం పార్టీకి అందుబాటులో ఉంటూ పార్టీ విస్తీర్ణానికి సాయశక్తులా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గోర్లబాబురావు, బీజేపీ పట్టణ నాయకులు బోల మోని రాములు తదితరులు పాల్గొన్నారు.

